వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం 09 ఏప్రిల్ 2026

గ్రామ పంచాయతీలకు రిక్షాలు పంపిణీ

దువ్వూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు గాను ప్రభుత్వం ఆటో, రిక్షాలు మంజూరు చేయగా వాటిని బుధవారం పంపిణి ఎం పీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఒక్కొక్క పంచాయతీగా ఒకటి చొప్పున అందులో 6 ప్లాస్టిక్ బుట్టలు ఉంచుకొని తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వస్తువులను సేకరించవలసి ఉంటుందన్నారు. వీటిని ఆ యా గ్రామాల్లోని గ్రీన్ అంబాసిడర్లకు అప్ప చెబుతున్నట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ కా ర్యదర్శి ఆధ్వర్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలకు ఈ రిక్షాలను వినియోగించవలసి ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విస్తరణకు
అనుబంధ శాఖల సమన్వయం కీలకం

కడప, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై అనుబంధ శాఖల అధికారులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శా ఖ అధికారి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంపై అన్ని శాఖల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించి, రైతుల వరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి, మెరుగైన దిగుబడులు సాధించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే, మండలాల వారీగా పంటల సరళి సిద్ధం చేసుకుని, సంవత్సరాంతం ఏ పంటలు సాగు చేయాలో ప్రణాళికాబద్ధంగా రూపొందించాలని సూచించారు. తదుపరి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ మాట్లా డుతూ, గత రోజు నిర్వహించిన సెషన్లపై సమీక్ష ఇవ్వడంతో పాటు జిల్లాలో వివిధ పంటలలో వి నూత్నంగా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత సంవత్స రంలో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో DDA, ADA, AO, HO, APM, CC, DHO, DSO, PD-ATMA, PD-DRDA, APCNF సిబ్బంది పాల్గొన్నారు.

లీజు సమయం అయిపోయినప్పటికీ
అక్రమంగా తరలింపు

- ఎలాంటి పన్ను రాయితీలు చెల్లించని క్వారీలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నిర్వాహకులు
- టన్నుల కొద్ది కంకర తరలింపు
- పట్టించుకోని అధికారులు

బద్వేలు ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త :

ఒకరి పేరు మీద ఉన్న క్వారీని మరొకరు చేయకూడదని తెలిసినా మా బంధువులని చెప్పుకుని క్వారీ నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయా నికి గండి కొడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారు. గోపవరం మండలం శ్రీనివాసపురం, సంగసముద్రం మ ధ్యలో క్వారీకి ఎలాంటి అనుమతులు లేవని లీజు సమయం అయి నప్పటికీ అనుమతి తీసుకోకుండా క్వారి నిర్వహించడమే కాకుండా టన్నుల కొద్ది కంకరను బయటకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఎవరైనా లీజు సమయం ఉందా అని అడిగితే దానికి సమాదానం చెప్పకుండా నిర్లక్ష్యంగా ఉండడమే కాకుండా అది కారులను కూడా తప్పుదోవ పట్టించి ఎలాంటి సమాధానం ఇవ్వకుం డా నిర్వాహకులు క్వారీ నడుపుతున్న తీరు చూస్తుంటే రాజకీయ అం డదండలతో అదికారులను ప్రలోభపెట్టి నడుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సీనరీస్ చార్జెస్ పేరుతో ప్రభుత్వానికి మొండిచేయి చూ పుతున్నారు. కంకర తరలింపులో పంచాయతీకి 50 శాతం , మం డల పరిషత్‌కు 30 శాతం , జిల్లా పరిషత్‌కు 20 శాతం రాయితీ కట్టాల్సి ఉండగా అలాంటివి కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఎవరైనా అడిగితే మాత్రం ఒకటో, రెండో కట్టి వాటిని బూచిగా చూపించి వందల ట్రాక్టర్లు కంకరను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం మైనింగ్ అదికా రుల దృష్టికి వెళ్లిందో, లేదో తెలియదు గాని, మండంలోని అన్ని కా ర్యాలయాలను ప్రలోభ పెట్టి అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నట్లు సమాచారం. గతంలో ఈ క్వారి ఒకరి పేరుతో ఉన్నప్పటికీ ఆ నిర్వాహకులు క్వారి నిర్వహించకుండా బయటకు వెళ్లిపోవడంతో అదే పేరుమీద నడుపుతున్నట్లు తెలుస్తుంది.ఒకరి పేరుమీద క్వారి అనుమతి తీసుకుని మరొకరు నడపడం చట్టవి రుద్ధమని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం కొత్త అనుమతి తీసు కోవాలంటే అనేక నిబంధనలు ఉండడంతో పాత లైసెన్స్ పేరుమీద నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై అధికారులను అడగగా లైసెన్స్ అనుమతి విషయం మాకు కూడా తెలియదని చెప్పుకొస్తు న్నారు.అయితే పన్నులు చెల్లిస్తున్నారా అని అడగగా సరైన సమా ధానం లేకపోవడంతో వారి నిర్వాహకం బయటపడుతుంది. దీనికి ఎలాంటి అనుమతులు లేకపోయినా నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. టన్నుల కొద్ది కంకరను బయటకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. దీని వెనుక పెద్ద ల హస్తం ఉన్నందున ఈ క్వారీ నిర్వహిస్తున న్నట్లు తెలుస్తోంది.

ఎయిడ్స్ నియంత్రణలో
నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కడప, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో ఎలాంటి నిరక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని డి స్ట్రిక్ట్ అడిషనల్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి బాబు హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ICTC ల్యాబ్ టెక్నీషన్లతో, ఐ సి టి సి కౌన్సిలర్స్ తోను, తిళిగి డాక్టర్ తోను నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమం లో భాగం గా జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను ప్రతి స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని, ముఖ్యంగా పరీక్షలు, కౌన్సెలింగ్, మందుల సరఫరా విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్ వేంపల్లి, మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సేవలు అందించాలని ఆ యన స్పష్టం చేశారు. గర్భిణీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారికి అవసరమైన వైద్య సేవలు సమయానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో అందరూ సమన్వయంతో పని చేస్తే ఎయిడ్స్ వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. జిల్లాలోని సబ్సెంటర్లలో హెచ్ఐవి స్క్రీనింగ్ లక్ష్యాలను 95 శాతం వరకు చేరుకోవాలని, అలాగే హెచ్ఐవి ఉన్న వారిలో 95 శాతం మందికి చికిత్స అందించాలన్నారు. వైర ల్ లోడ్ నియంత్రణలో 99 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రైవేట్ రంగంలో కూడా అదే స్థాయిలో సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్, వైద్యులు, టి ఐ సిబ్బంది, DISHA staff, ప్రసాద్, సాదిక్, అప్రోజ్, సిలార్ మరియు ఆనంద్ పాల్గొన్నారు.

ముగ్గురు ఎమ్మెల్యేలపై లోకేష్
సీరియస్

ప్రజలకు దూరంగా ఉంటే పార్టీ ఏమైపోవాలి ?

రాజంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ప్రజలతో మమేకం కాకుండా దూరంగా ఉంటే ఎలా? పార్టీ ఏమైపోవాలి ?మీరు ఎప్పుడు మారతారు? పార్టీ విధాన నిర్ణయాలు కూడా అమలు చేయకపోతే ఎలా అంటూ ముగ్గురు ఎమ్మెల్యేలపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సీరియస్ అయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పార్ట్ అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలను పట్టించుకోకుండా ప్రజలకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు తమ వైఖరి మార్చుకోవాలని హెచ్చరించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఈ విధంగా నిఘా వర్గాలు, పార్టీ వర్గాల ద్వారా తెప్పించుకున్న సమాచారం ఆధారంగా ఆయా ఎమ్మెల్యేలతో అటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు మాట్లాడుతున్నారు. జిల్లాల వారీగా తమ దగ్గర ఉన్న సమాచారం మేరకు ఎమ్మెల్యేలను కీలక పదవుల్లో ఉంటున్న వారిని, పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డిలు రాజధానిలో మంత్రి నారా లోకేష్ ను కలిశారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గనేత బీటెక్ రవి వెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నలుగురికి లోకేష్ బాగా క్లాస్ పీకినట్టు సమాచారం. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఏం చేస్తున్నారని తెలిసింది. నియోజకవర్గ స్థాయిలో ,మండల స్థాయిలోను కనీసం ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించకపోవడం పై అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కూడా ఇలా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించినట్లు సమాచారం. ప్రజల్లోకి వెళ్ళరు, వారి సమస్యలు తెలుసుకోకుండా ఉంటే పార్టీ పరిస్థితి ఏమవుతుందని చురక అంటించినట్లు తెలిసింది. ఇకనైనా పని తీరు మార్చుకొని ప్రజల్లోకి వెళ్లాలని లోకేష్ ఆదేశించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

గౌడ సంక్షేమానికి
ఆర్థిక చేయూత ఇవ్వాలని వినతి

రాజంపేట,ఏప్రిల్ 8 ప్రభాతవార్త

గౌడ కులస్తుల సంక్షేమానికి ఆర్థిక చేయూత ఇవ్వాలని జిల్లా గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు, మన్నూరు సింగిల్ విండో డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ గౌడ్ బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం లోకేష్ క్యాంప్ కార్యాలయంలో మం త్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.గౌడ సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలను అందించాల ని కోరారు. అలాగే మన్నూరు సొసైటీలో ఉన్నటువంటి రైతులకు ఆర్థి కంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ద్వారా సహకారం అందించా లని కోరారు. వీటిపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి నట్లు రెడ్డి శేఖర్ గౌడ్ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

దువ్వూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు ఇందిరమ్మ కాలనీలో బుధవారం జీవితంపై విరక్తి చెంది ఎం.సుబ్బ రాయుడు(60) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. సుబ్బ రాయుడు మద్యానికి బానిస అయి మతిస్థిమితం లేక తిరిగేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఇంది రమ్మ కాలనీలోని తన ఇంటి పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని మరణించినట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. ఇతను ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళుతూ జీవనం కొనసాగించేవాడు. ఈ మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

బద్వేలు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని ఎన్టీవో కాలనీలో బుధవారం ఉరివేసుకుని అమ్ములు (23) అనే మహిళ అను మానాస్పద స్థితిలో మృతిచెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతురాలి భర్త బాబు కూలి పనికి వెళ్లి జీవనం సాగించేవారని, భర్త రోజూ మాదిరే బుధవారం కూడా పనికి వెళ్లి వచ్చి మ ద్యాహ్నం ఇంట్లో నిద్రిస్తుండగా అదే ఇంట్లో ఆ మహిళ పైపునకు ఉరేసుకున్నదని సాయంత్రం సమ యంలో తనకు మెలకువ వచ్చే సమయానికి ఆమె మృతి చెందినట్లు గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. కాగా వీరికి పదేళ్ల క్రితం వివాహం కాగా ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై పోలీస కేసు నమోదు చేసుకుని దర్తాప్తు చేస్తున్నారు.

గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో
జాతీయస్థాయి సాంకేతిక సదస్సు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వన్డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసిజం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాల ప్రాముఖ్యత వివరించి విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ఈ సదస్సులో పేపర్ ప్రజెంటేషన్ పోస్టర్ ప్రజెంటేషన్ టెక్నికల్ క్విజ్ కోడింగ్ టెస్ట్ వంటి విభిన్న పోటీలు నిర్వ హించబడ్డాయని తెలిపారు. వీటిలో విద్యార్థినులు ప్రదర్శించిన బ్లూ ఐస్ టెక్నాలజీ ఫ్యూచర్ టెక్నాలజీ విత్ మిషన్ లర్నింగ్ మరియు ఫైర్ ఫైటింగ్ రోబోట్ వంటి ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నారన్నారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతను సాంకేతిక ప్రదర్శన పరిజ్ఞానాన్ని చాటుకున్నారని తెలిపారు ఈ సదస్సులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినులకు నగదు బహుమ తులు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి గో డైరెక్టర్ శైలుష డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు వివిధ విభాగాధిపతులు ఆలీ సుకుమార్ జాబిర్ డాక్టర్ లావణ్య అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొని సదస్సును విజయవంతం చేశారన్నారు.

లోతు దుక్కులు పాటించండి...
అధిక దిగుబడులు సాధించండి

- వేసవి దుక్కులు లాభాలు దక్కు
- వేసవి దుక్కులు చేసుకుందాం చీడ పీడలను నివారించుకుందాం
- చెరువు మట్టిని చేనుకు తోలుకుందాము పంట దిగుబడులను పెంచుకుందాము
- లోతు దుక్కులు పాటిద్దాము...నేల తల్లిని సారవంతం చేసుకుందాము.

ముద్దనూరు ఏప్రిల్ 08 ప్రభాతవార్త :

మండలంలోని రైతు సోదరులందరూ కూడా తమ పొలాల్లో వేసవిలో లో తు దుక్కులను తప్పనిసరిగా చేసుకోవాలని ముద్దనూరు మండల వ్యవసా య అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ వేసవిలో లోతు దుక్కులను పాటించి రాబోయే ఖరీఫ్ సీజనుకు చీడపీడలు ఆశించకుండా అలాగే కలుపు సమస్య లేకుండా భూమి సారవంతం అయ్యి అధిక దిగుబడి పొందేలా ప్రతి రైతు వేసవి యా జమాన్య పద్ధతి అయినటువంటి లోతు దుక్కులను చేసుకోవాలని వ్యవ సాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. లోతు దుక్కులు చేసు కోవడం వల్ల రైతు అనేక రకాలుగా ప్రయోజనాలు పొందవచ్చునని తెలి పారు.

లోతు దుక్కుల వల్ల కలిగే ప్రయోజనాలు... రైతులు లోతు దుక్కులు చేయడం వల్ల భూమి పైన ఉన్న పై పొర మట్టి క్రిందికి పడి ,కలుపు మొ క్కలు,గడ్డి జాతి మొక్కలు,అలాగే పైరుకు ఆశించే వివిధ రకాల చీడ జాతికి చెందిన గ్రుడ్లు,మరియు లార్వాలు,భూమి అడుగు భాగములో మట్టి క్రింద పడి చనిపోతాయి.అలాగే కలుపు జాతి మొక్కలు మట్టి క్రింద పడి కుళ్లి పో యి తదుపరి మరల పొలములో మొలకెత్తకుండా అరికట్టవచ్చును. లోతు దుక్కి చేయడం వలన భూమి పైన ఉన్న పై పొర మట్టి అడుగు భాగంలో పడి నేల వదులుగా అవడం వల్ల వేసవిలో పడ్డ వర్షపు నీరు భూమిలో ఇం కి పోయి భూమి సారవంతము అవడమే కాకుండా మట్టి అడుగు భాగం లో పడ్డ వివిధ రకాల కలుపు మరియు గడ్డి జాతి మొక్కలు పూర్తిగా కుళ్లి పో యి నేలలో కలిసి పోయి ఎరువుగా తయారుఅయి భూమి సారవంతం చెందును. లోతు దుక్కులు చేయడం వల్ల పొలములో సమస్యాత్మక కలుపు జాతి మొక్కలు అయినటువంటి తుంగ, గరిక, వయ్యారి భామ, గోర్లాక్, గురుగాకు, గాడిదాకు, పాయలాకు, తుత్తురు బెండ, మరియు ఆకు జాతి కలుపు మొక్కలు మొదలుగువాటి కలుపు మొక్కల బెడద నుండి లోతు దు క్కుల ద్వారా ప్రయోజనము పొందవచ్చునని తెలిపారు. లోతు దుక్కులు చేయడం వల్ల భూమి వదులుగా అవడమే కాకుండా పడ్డ వర్షపు నీరు భూ మిలోకి ఇంకిపోయి తేమ శాతం సమృద్ధిగా ఉంటుంది. అలాగే ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు వర్షాలు తక్కువగా ఉన్నపుడు లోతు దుక్కులు చేయ డం వల్ల భూమి లోపల ఉన్న తేమ శాతం పంట ఎదుగుదలకు మరియు మంచి దిగుబడి సాధించుటకు ఎంత గానో దోహదపడుతుంది అని తెలి పారు. లోతు దుక్కులు చేయడం వల్ల చీడ పీడల ఉధృతి ని అదుపులో పెట్టుకోవచ్చును. అలాగే సాగు చేసిన పంట ఏపుగా పెరగడమే కాకుండా మంచి నాణ్యత మరియు దిగుబడి పొందుటకు ఆస్కారం ఉంటుంది. లోతు దుక్కుల వల్ల భూమి లోపలి పొరల్లో నీరు ఇంకి పోయి నేల గుళ్లబారి సా రవంతం చెందును. లోతు దుక్కులు చేయడం వల్ల పంట సాగు సమ యంలో భూమిలో తేమను అంటిపెట్టుకుని పంటకు కావాల్సిన సమ యంలో మొక్కకు అందించి మొక్క పెరుగుదలకు,పూత సమయంలో, కా య సమయంలో కావాల్సిన తేమ పంటకు అందించి మంచి దిగుబడి అం దించుటకు ఉపయోగపడుతుంది.

లోతు దుక్కులు చేసుకునే విధానం: లోతు దుక్కులను రెండు రెక్కల నాగళ్లతో గాని లేదా మూడు రెక్కల నాగళ్లతో గాని ట్రాక్టర్ సహాయం తో వాలుకు అడ్డముగా దున్నుకోవాలి.అలాగే పల్లెపు నాగళ్లతో గాని లేదా మోల్డ్ బోర్డ్ నాగలితో గాని లోతు దుక్కులను చేసుకోవాలి. లేదా సబ్ సాయిలర్ అనే పరికరం ద్వారా గాని లోతు దుక్కులను చేసుకోవచ్చును .ఈ పరికరాలను ఆయా ప్రాంతాలను బట్టి ఆయా నేలలను బట్టి రైతులు ఉపయోగించుకుంటారు.

లోతు దుక్కులు చేసుకునే ముందు పాటించవలసిన మెళకువలు: లోతు దుక్కులు చేయడానికి ముందుగా వేసవిలో దిబ్బల్లో ఉన్న పశువుల ఎరు వును పొల ములో చల్లుకుని తదుపరి లోతు దుక్కులు చేయడం వల్ల మం చి సారవంతమైన నేల గా తయారుఅవుతుంది. అలాగే పొలాల్లో పంట కోత అనంతరం మిగిలిపోయిన అవశే షాలకు నిప్పు పెట్టి కాల్చకుండా అలాగే భూ మి పైన ఉంచి లోతు దుక్కులు చేయడం వల్ల భూమి లో పంట అవశే షాలు కుళ్లి పో యి మంచి ఎరువుగా తయారు అయి పొ లం సారవంతం చెందును. ప్రతి రైతు వా లుకు అడ్డముగా లోతు దుక్కులు చేయడం వల్ల నేల కోత జరగకుండా కాపాడుకోవచ్చును. వేసవి దుక్కులు లాభాలు దక్కుటకు రైతుకు ధీమా వంటివి వేసవిదుక్కుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందండి. లోతు దుక్కులు రైతుకు శ్రీరామ రక్ష లాగా ఉప యోగపడతాయని ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.

అభివృధి నిల్.... క్రైమ్ ఫుల్

సచివాలయ వ్యవస్థతో గ్రామాలకు సేవలు
అమరావతి అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి కాదు
రాయలసీమకు నీటిలో అన్యాయం
అణగదొక్కే కొద్ది కెరటంలా ఎగసి పడతాం
వచ్చే స్థానిక ఎన్నికల్లో తడాఖా చూపుతాం
సర్పంచ్‌ల సన్మానం వేదికగా కూటమి ప్రభుత్వంపై అవినాష్ రెడ్డి ఫైర్

పులివెందుల, ఏప్రిల్ 8 , ప్రభాతవార్త :
రాష్ట్రంలో అభివృద్ధి నిల్ క్రైమ్ ఫుల్ గా ఉందని సచివాలయ వ్యవస్థతో గ్రామాలకు సేవలు అందాయి అని అమరావతి అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి కాదు అని రాయలసీమకు నీటిలో తీవ్ర అన్యాయం జరుగుతోందని అణగదొక్కే కొద్ది కెరటంలా ఎగసి పడతాం వచ్చే స్థానిక ఎన్నికల్లో తడాఖా చూపుతాం అని సర్పంచ్‌ల , కౌన్సిలర్ల సన్మానం వేదికగా కూటమి ప్రభుత్వంపై అవినాష్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సేవలందించిన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌సి ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరై సర్పంచులు, కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి పార్టీ నాయకులు తొండూరు మండల ఇంచార్జి మధుసూ దన్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్రామాలు సర్పంచుల ఆధ్వర్యంలో సమగ్రంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. గతంలో చిన్న పనుల కోసం కూడా ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల వరకు వెళ్లాల్సి వచ్చేదని, అయితే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చామని పేర్కొ న్నారు.గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలకు స్థానికంగానే పరిష్కారాలు అందించామని, ప్రాథమిక వైద్యం కూడా గ్రామ స్థాయిలో అందుబాటులోకి తీసుకువ చ్చామని చెప్పారు. అలాగే "నాడునేడు" కార్యక్రమంతో పాఠశాలలు అభివృద్ధి చెందాయని వివరించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలపై అధికారులు కూడా స్పష్టత ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని కేవలం అమరావతికే పరిమితం చేశారని, అది నాలుగు గ్రామాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చిందని ఆరోపించారు.అదేవిధంగా, రాయలసీమ ప్రాంతానికి నీటి విషయంలో అన్యాయం జరుగుతోందని, శ్రీశైలం ప్రాజెక్టు నీటిని సరైన విధంగా వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం పనులను కూడా నిలిపివేశారని విమర్శించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపిస్తూ, రాయలసీమ అభివృద్ధిపై పూర్తిగా నిరక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అభివృద్ధి మరచి కేవలం పోలీస్ లను క్రైమ్ లను అడ్డుపెట్టుకొని కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఎన్ని విధాలుగా అనగదొక్క దానికి ప్రయత్నించిన తగ్గేది లేదని అనగా దొక్కే కొద్ది కెరటం లా ఎగసి పడతాం అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లాగా పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన సత్తా చాటి వైసీపీ బలం ఏందో చంద్రబాబు నా యుడుకి తెలిసేలా చేద్దాం అని పిలుపునిచ్చారు. అనంతరం ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించిన సర్పంచులకు కౌన్సిలర్ల కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని మండల ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హ్యాకథాన్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు

రాజంపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త
రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగం 3వ సంవత్సరం విద్యార్థులు జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించారు.తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 5, 6 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "సైనోషర్-2కే26" లో భాగంగా జరిగిన 24 గంటల హ్యాకథాన్‌లో పాల్గొని ఈ ఘనతను సాధించారు. దేశవ్యాప్తంగా పలు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుండి వచ్చిన బృందాలతో పోటీ పడుతూ తమ సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మక ఆలోచనలతో ప్రావీణ్యాన్ని సమర్థవంతంగా ప్రదర్శించారు.ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు రూపొందించిన "హోప్" అనే ప్రాజెక్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది మీడియాపైప్ సాంకేతికతను ఉపయోగించి మానవ శరీర స్థితులను తక్షణ సమయంలో పరిశీలించే కృత్రిమ మేధస్సు ఆధారిత భద్రతా వ్యవస్థ. శరీర కదలికలు, స్థానాలను విశ్లేషిస్తూ ప్రమాదకర పరిస్థితులను (ఉదాహరణకు ఉరివేసుకోవడం వంటి సంఘటనలను) గుర్తించి, వెంటనే హెచ్చరికలు పంపడం మాత్రమే కాకుండా నోడ్‌మెయిలర్ ద్వారా అత్యవసర ఈమెయిల్ సందేశాలను పంపించే విధంగా రూపొందించారు.ఈ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు కె. వేద విజ్ఞాన్ రెడ్డి, పి. రమణ, డి. రిషిత, ఎస్. సునంద 14,000 రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జున రావు, ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ, విభాగాధిపతి డా. పి. ఫణీంద్ర కుమార్ రెడ్డి విద్యార్థులను బుధవారం అభినందించారు. విద్యార్థులు ఇలాంటి జాతీయ స్థాయి వేదికలపై తమ ప్రతిభను చాటుతూ విశ్వవిద్యాలయానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

పులివెందుల ఏప్రిల్ 8 ప్రభాత వార్త :
రాష్ట్రంలో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందనీ న్యాయం జరిగేలా చేయాలి అని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నీ కలిసి నిరుద్యోగ యువకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు ఎంపీ కి వివరిస్తూ 2025 డీఎస్సీ పోస్టుల భర్తీ అనంతరం వెంటనే మరో టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అభ్యర్థులు భారీ ఆశలతో సిద్ధమయ్యాము అని ఈ నేపథ్యంలో కోచింగ్ సెంటర్లలో చేరి కష్టపడి ప్రిపరేషన్ ప్రారంభించిన అభ్యర్థులు, జిల్లాల వారీగా దాదాపు 11 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న సమాచారం ఆధారంగా పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నామ ని అయితే ఉగాది పర్వదినాన విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో కేవలం 2535 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం అభ్యర్థులకు తీవ్ర నిరాశ కలిగించిందనీ అంతేకాక, గత డీఎస్సీలో అభ్యర్థులు లేక ఖాళీగా మిగిలిన పోస్టులను కూడా ఈ సంఖ్యలో కలిపి చూపించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులు ఉండగా, ఇంత తక్కువ సంఖ్యలో పోస్టులు ప్రకటించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఇక అక్టోబర్‌లో నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం వల్ల పలువురు అభ్యర్థులు వయోపరిమితి దాటే పరిస్థితి నెలకొందని అందువల్ల ఉపాధ్యాయ ఉద్యోగాలకు వయస్సు పరిమితి పెంచాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన దెబ్బతినకుండా అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే నోటిఫికేషన్ విడుదల చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. మధ్యలో నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల ప్రైవేటు ఉద్యోగాల్లో ఉన్నవారు పరీక్షలకు సరిగా సిద్ధం కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు.



ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

12వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త
2026,27 విద్యా సంవత్సరాల సంబంధించిన ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈ నెల 12వ తేదీన ఆదివారం రాత పరీక్ష నిర్వ హిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వారాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు మార్చి ఒకటి నుంచి ఏపీ మోడల్ స్కూల్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న విద్యార్థులకు ఈనెల 12న ఏపీ మోడల్ స్కూల్ లోనే పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు విద్యార్థులు హాల్టికెట్ స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు లేక నెట్ సెంటర్లలో మీ సేవ కేంద్రాలలో హాల్ టికెట్లు పొంద వచ్చు అన్నారు విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రం వద్ద హాజరు కావాలన్నారు.

అమ్మ మాట వుందని...! ఇంటి పేరు నిలుపుకొన్న యువకుడు

అన్నదానం చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

చౌడేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త
పెద్దలు మరణిస్తే వారి ఆస్తుల కోసం తగువులాడే బిడ్డలను మనం చూస్తున్నాం... అయితే అమ్మ చెప్పిందని వేలాది మందికి అన్నం పెడుతున్నాడాయువకుడు...యేటా జాతరలో అందరినీ పిలిచి మరీ కడుపు నిండా అన్నంపెట్టేదా మాతృమూర్తి...ఆమె తనువు చాలించిన తర్వాత ఆ బాధ్యతను కుమారుడు రెడ్డిప్రసాద్ చేపట్టాడు. అతని ఇంటి పేరు ' భోజనాల ' దాన్ని సార్థకం చేసుకొంటున్నాడతను...స్థానికంగా సాయి ఉషా ఫోటో స్టుడియోను నిర్వహిస్తున్న భోజనాల రెడ్డిప్రసాద్ ప్రతి గంగజాతర లోనూ భక్తులకు అన్నదానం చేస్తూ తన ఇంటి పేరు నిలబెట్టుకొంటున్నాడు. బుధవారం ఈ మేరకు పుంగనూరు తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి జాతరలో అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. యువత సమాజ సేవలో తరించాలనీ, యేళ్ళు గడుస్తున్నా అమ్మమాట నిలబెట్టుకొంటున్న రెడిప్రసాద్ ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. తేదేపా సీనియర్‌నాయకులు మాదిరాజు ప్రదీప్‌రాజు, లక్ష్మీపతిరాజు, శివన్న, రామకృష్ణ, కార్తీక్‌మురళి, ఉమాపతి, మహేష్, చంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్ - 9 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
బెంగళూరు కు చెందిన నార్త్ స్టార్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో సీఎన్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో బీకాం, బీబీఏ, బీఎస్సీ బోటనీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ హెచ్.ఆర్ మేనేజర్ అతీఫ్ అహ్మద్ , షితల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెంగళూరు క్యాంపులోని డిజిటల్ మార్కెటర్, కంటెంట్ క్రియేటర్స్, సోషల్ మీడియా మార్కెటింగ్ పోస్టుల కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. మొత్తం 9 మంది విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలో విజయవంతంగా ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులకు వెంటనే లెటర్ ఆఫ్ అపాయింట్మెంట్ జారీ చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులకు 2.4 లక్షల వార్షిక వేతనం తో పాటు ఇన్సెంటివ్స్ కూడా ఉంటాయని సంస్థ ప్రతినిధులు అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. డి. లావణ్య, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం ఈ విజయాన్ని విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా అభివర్ణించింది.

బాబూ జగజ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి కృషి : పెద్దపల్లి శేఖర్



ఎండిపిఎస్ నాయకులతో పెద్దపల్లి శేఖర్

చౌడేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త
పీడిత జనబాంధవుడు బాబూ జగజ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎండిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ అన్నారు. స్థానిక బిసీ కాలనీలోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఆయన సందర్శించారు. భవనం కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతానన్నారు. అనంతరం జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎండిపి ఎస్ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి దుశ్శాలవాలతో సత్కరిం చారు. వెంకట్రమణ, బాజిగం హరిబాబు, రా మచంద్ర, హరి, ఆంజప్ప, మల్లూరి హరిబాబు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మారెడ్డి జోగిరెడ్డి సమక్షంలో పలు వైసీపీ కుటుంబాలు చేరికలు

పులివెందుల , ఏప్రిల్ 8 ప్రభాతవార్త :
నియోజకవర్గంలో రాజకీయ మార్పులు వేగంగా చోటుచేసు కుంటున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సుపరిపాల న, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పులివెందుల మండలం పెండ్లూరు గ్రామానికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ వారు పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. ఈ కార్యక్రమం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు చంద్రవర్ధన్ రెడ్డి, చంద్రసేన రెడ్డి, సుగుణకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి పాల్గొని కొత్తగా చేరిన సభ్యులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో గొల్లపల్లి గంగులయ్య (నడిపోడు), తత్తాల ఉత్తయ్య, గొల్లపల్లి గంగుల్లయ్య (రన్), నందిమడలం వినోద్ కుమార్, గొల్లపల్లి కృష్ణమ్మ, కప్పల యోగేంద్ర, కప్పల లక్ష్మయ్య, నందిమడలం జోజప్ప తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా చేరిన సభ్యులు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి టీడీపీ నాయకత్వం కట్టుబడి పనిచేస్తోందని, అందుకే పార్టీ వైపు ఆకర్షితులమయ్యా మని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానిస్తున్న మారెడ్డి జోగిరెడ్డి

ఊలపాడు స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపిడివో 1అన్నపూర్ణ

రామసముద్రం ఏప్రిల్ 8 ప్రభాతవార్త
రామసముద్రం మండలంలోని ఊలపాడు స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఎంపిడివో 1 అన్నపూర్ణ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల గ్రామప్రజలు జాగ్రత్త వహించాలన్నారు, వడదెబ్బ నివారణకు త్రాగు నీరు, మజ్జిగ తప్పని సరిగా తీసుకోవాలని రైతులు పొలం దగ్గరకి వెళ్ళేటప్పుడు టవలు తలపై వేసుకోవాలని ఎండ తగలకుండా తగిన వస్త్రాలను తప్పని సరిగా ధరించుకోవాలని, విరోచనాలు, నీరసం, అలసటగా ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వైద్యులను సంప్రదించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ సర్వేల ప్రగతి పై పంచాయతీ సెక్రటరీ చైతన్య, సిబ్బందితో సమీక్షించారు. ఊలపాడు గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న పన్ను బకాయిలను తక్షణమే వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శి చైతన్య, సిబ్బందిలకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ 1అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి చైతన్య,స్వర్ణ గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ వ్యాఖ్యలకు వైసీపీ నాయకులు నిరసన

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
వైఎస్సార్సిపి నాయకులు భార్యల పట్ల వ్యాఖ్యలు చేసిన ఏబిఎన్ రాధాకృష్ణకు బడితపూజ తప్పదని వైఎస్సాసీపీ నాయకులు అన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలను కించపరుస్తూ రాధాకృష్ణ వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. ఒక జర్నలిస్టు వృత్తిలో ఉంటూ సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. అదే వ్యాఖ్యలు మీ కుటుంబానికి అపాదించుకుంటే ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తమైతే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రాధాకృష్ణను వారించాల్సిన చంద్రబాబు, పవన్ కల్యాణ్. లోకేష్ వికృత ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి. నాయకులు చక్రధర్, మహితా ఆనంద్, ఉదయ్, చంద్రారెడ్డి, షాకీర్, భానుప్రకాష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, లోకనాథరెడ్డి, చిన్న, అరుణ. నాగరాజమ్మ,. పి. ద్వారకనాథరెడ్డి, ఆబీన్, మునీర్, రియాజ్, వెంకటరమణ, నాగభూషణం, నాగరాజనాయక్, సురేంద్రరెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 24, 25న ఉచిత సంతాన సాఫల్య శిభిరం

మదనపల్లె, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :
పట్టణంలోని సొసైటికాలనీ శ్రీ మారుతి హెల్త్‌హోమ్ వద్ద పిల్లలు లేని దంపతులకు ఈనెల 24, 25న ఉచిత సంతాన సాఫల్య శిభిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీదేవి తెలిపారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రతినెల పిల్లలు లేని స్త్రీలకు ఐయూఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ, ఐఎంఎస్ఐ వంటి పద్ధతి ద్వారా వీర్యకణాలు, అండాలను నిల్వ చేసుకునే సదుపాయం ద్వారా చికిత్సలు అందించి సంతానం కలిగేలా ప్రయత్నం చేస్తామన్నారు. అండాల సంఖ్య తక్కువుగా ఉన్నవారికి చికిత్స, గర్భసంచిలో అండాశయంలో కణితులు, ట్యూబ్స్ మూసుకోవడంకు చికిత్స, జనటిక్ స్క్రినింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక పురుషులకు సంబంధించి అండ్రాలజి, సెక్స్‌సామర్థ్యం పెంపుదల, వీర్యకణాల సంఖ్య లేకుండా ఉండువారికి చికిత్స, 40ఎక్స్ మైక్రోస్కోప్ ద్వారా వృషనాల భయోశ్రీ, వేరికోశెల్ సర్జరి వంటి మెరుగైన చికిత్సలు అందించి సంతానం కలిగేలా చేస్తామన్నారు. ప్రత్యేక వైద్యనిపుణులు ప్రశాంత్, శ్రీదేవి, సంహీతల ఆధ్వర్యంలో ఈఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మదనపల్లె వన్ టౌన్ ఎస్సైగా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకారం

మదనపల్లెక్రైమ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త.
మదనపల్లె ఒకటవ పట్టణ ఎస్సైగా సి.చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన్ను వన్ టౌన్ ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఉత్తర్వులు జారీ చేశారు. గతం లో ఇక్కడ పనిచేసిన ఎస్సై అన్సర్ బాష బదిలీపై రాయచోటికి వెళ్లడంతో ఆ స్థానంలో చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌కు మదనపల్లె ప్రాంతంపై మంచి అవగాహన ఉంది. గతంలో ఆయన మదనపల్లె తాలూకా, రామసముద్రం, వాయల్పాడు మండలాల్లో ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉండటం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

ఎన్ఎంయూ ఎన్నికలు ఏకగ్రీవం

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:
పీలేరు ఆర్టీసీ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) డిపో కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్ఎంయూ రాష్ట్ర పరిశీలకులు పి. దయాబాబు, జిల్లా అధ్యక్షులు పి.ఎస్.ఎం. రాజు, కడప జోనల్ అధ్యక్షులు వినోద్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ ఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎన్ఎంయూ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో చైర్మన్ టి. చంద్రశేఖర్, అధ్యక్షులుగా సి.వి. రమణ. కార్యదర్శిగా ఆదినారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ కడప జోనల్ అధ్యక్షులు పి. వినోబ్బాబు, జిల్లా కార్యదర్శి పి. మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పట్టించుకోండి

తంబళ్లపల్లె ఏప్రిల్ 8 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో మల్లయ్య కొండ బైపాస్ రోడ్డు మరమ్మతులు చేప ట్టాలని స్థానిక ప్రజలు కోరుతు న్నారు. తంబళ్లపల్లె ద్వారకా నగర్ నుండి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ (నేటి తాసిల్దార్ కా ర్యాలయం) అనంతరం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి స్వగృహం మీదుగా సచివాలయం, విద్యుత్తు సబ్స్టేషన్, అటు కోర్టు, ఆర్టీసీ బస్టాండ్, రహదారులను కలుపుతూ మల్లయ్య కొండకు అక్కమ్మ చెరువు కట్ట మీదుగా తయారైంది.

SURNAME & NAME CHANGE
I, **SHAMEEM** (Old Name), W/o **DAVALJI MAHABOOB BASHA**, residing at H.No.17/506, Nadimpalli Street, Proddatur Town and Mandal, YSR District, AP, Pin-516360 hereby declare that I have changed my surname and name. Hence my name is changed as **DAWALJI SHAMEEM BANU** (New Name) W/o **DAWALJI MAHABOOB BASHA** for all future purposes.

SURNAME CHANGE
I, **DAVALJI MAHABOOB BASHA** (Old Name), S/o **DAVALJI MAHABOOB SAHEB**, residing at H.No.17/506, Nadimpalli Street, Proddatur Town and Mandal, YSR District, AP, Pin-516360 hereby declare that I have changed my surname. Hence my name is changed as **DAWALJI MAHABOOB BASHA** (New Name) for all future purposes.

RAJAMPET MUNICIPALITY
e-Procurement Tender
NIT.NO.321/E1/2026-27, Dt:08.04.2026

S.No.	'e'- Procurement Notice No.	Number of Works	Estimate Contract Value (In Lakhs)
1	02/KUDA/DEE/AE/2026-27 to 03/KUDA/DEE/AE/2026-27	2	39.29
	Bid document Download Start Date Bid document Download End Date Last date of receipt of Tender		09.04.2026, 10.00 AM 23.04.2026, 3.00 PM 23.04.2026, 3.30 PM

Further details can be seen @ 'e'-Procurement Market Place in https://tender.apeprocurment.gov.in/, Contact No: 9989051971.
Commissioner
Rajampet Municipality

ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలికిరి ఎంపిడిఓ భానుమూర్తి



ప్రత్యేక అధికారి భానుమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ భానుమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రత్యేక అధికారి భానుమూర్తికి సిబ్బందితో కలిసి ఈఓ అశోక్, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్ ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ మాట్లాడుతూ కలికిరి పంచాయతీ ప్రజలందరూ పారిశుద్ధం పట్ల అవగాహన కలిగి ఉండాలి అన్నారు. మురుగునీటి కాలువలలో వ్యర్థాలు వేయరాదన్నారు. పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులో బకాయిలు సకాలంలో చెల్లించి మౌళిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిల్ కలెక్టర్లు పృథ్వి రాజ్, శ్రీనివాసులు, మురళి, సచివాలయ సిబ్బంది ప్రియాంక, సిబ్బంది ముబీనా, వల్లిసాబ్ రమణమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా బాలకృష్ణ నాయక్

తంబళ్లపల్లె ఏప్రిల్ 7 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎం బాలకృష్ణ నాయక్ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించినట్లు చిత్తూరు జిల్లా నుండి ఉత్తర్వులు అందాయి. బాలకృష్ణ నాయక్ కు పదోన్నతి లభించడంపై ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోలు పివి ప్రసాద్, మారుతీ కుమార్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఆఫీస్ సబార్డినేట్లు నాగరాజు, ఖయ్యూం లు ప్రత్యేకంగా అభినందించారు. గత నాలుగేళ్లుగా మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చేసిన సేవలు కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ నాయక్ మండల పరిషత్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత
ఎస్సై హృషికేశవరెడ్డి

రామసముద్రం ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రామసముద్రం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా హృషికేశవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై హృషికేశవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన పరిధిలో శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి పట్ల గౌరవంగా వ్యవహరిస్తామని, ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నేరాలు జరగకుండా నివారణ చర్యలను పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి అభినందనలు తెలియజేశారు.

మదనపల్లెలో ఒంటరి మహిళపై దాడి

మదనపల్లెక్రైమ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త.

భూ కబ్జాను అడ్డుకున్న ఒంటరి మహిళపై కబ్జారాయుళ్ళు దాడికి పాల్పడిన సంఘటనబుధవారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నక్కలదిన్నె తండాలో ఉంటున్న లేట్ వెంకటరమణ నాయక్ భార్య బి.మునెమ్మ (44)కు కొళ్లబైలు పంచాయితీ సరస్వతి నగర్ లో వారసత్వంగా సంక్రమించిన రెండు ఎకరాల భూమి ఉంది. ఆభూమిపై గాంధీ పురానికి చెందిన రామకృష్ణ, రామయ్య, రెడ్డప్ప మరికొంత మంది ఎలాంటి హక్కు పత్రాలు లేకున్నా తన భూమిని ఆక్రమించి, అక్రమ కట్టడాలు నిర్మిస్తుండడంతో అడ్డుకున్నట్లు తెలిపింది. దీంతో వారు తనపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారన్నారు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏడుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేస్తున్న ప్రిన్సిపల్ వారాల రమేష్

లక్కిరెడ్డిపల్లి మార్చి 8 ప్రభాతవార్త

అటల్ టింకరింగ్ ల్యాబ్ సమగ్ర సర్వ శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు విద్యార్థులకు బూటు క్యాంపు కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు నైపుణ్యాలు సాంకేతిక పరికరాలు రోబో పిక్టో బ్లాక్స్ ఆటోమేటిక్ వాటర్ ట్యాప్ 3 డీ డిజైనింగ్ పరికరాలు వివిధ ప్రాజెక్టులు విద్యార్థులు తయారు చేశారు వీటిని డిఆర్ పి షేక్ షఫీద్దీన్ పరిశీలించి విద్యార్థులకు ప్రిన్సిపల్ వారాల రమేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఎంతో ఉపయోగమని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలను విద్యార్థులు కనుగొనడం వాటిని ప్రాజెక్టు రూపంలో తయారు చేయడం గొప్ప విషయం అన్నారు విద్యార్థి దశలోని ప్రాజెక్టు చేయడం అలవర్చుకున్న విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజశేఖర్ నాగయ్య డి రాజశేఖర్ శ్రీనివాసులు, శివరామకృష్ణ, వాసవి, విద్యార్థులు పాల్గొన్నారు

స్కానింగ్ సెంటర్లు రోగులకు ప్రాణ సంకటాలు

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

రోగులకు సకాలంలో స్కానింగ్ రిపోర్ట్ ఇవ్వడంలో నిర్లక్ష్యంపై క్లారిటీ స్కానింగ్ సెంటర్ యాజమాన్యంపై పోలీస్ కేసు నమోదు చేయాలని బుధవారం పీలేరు పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజు అనగా (07.04.2026) వ తేదిన రాత్రి సుమారు 9 గంటలకు లక్ష్మి నారాయణ అనే వ్యక్తి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో వైద్యుల సలహా మేరకు (దిగి తితీదీవీలీనివి శిలితివి) స్కానింగ్ కొరకు పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డు మార్గంలో గల క్లారిటీ స్కానింగ్ సెంటర్ కు వెళ్లగా స్కానింగ్ కొరకు 2800 అక్షరాల (రెండు వేల ఏమిది వందల రూపాయలు) చెల్లించుకొని స్కానింగ్ తీశారు. స్కానింగ్ రిపోర్టు 1 గంట తరువాత ఇస్తామని అక్కడి సిబ్బంది తెలిపారు .వైద్యులను సంప్రదించగా స్కానింగ్ రిపోర్టు చూసి సరియైన చికిత్స అందిస్తామని తెలిపారు. స్కానింగ్ సెంటర్ కు వెళ్లి సిబ్బందిని అడగగా సాంకేతిక సిబ్బంది అందుబాటులో లేరని రేపు ఉదయం రిపోర్ట్ ఇస్తామని తెలిపారు. రోగికి స్కానింగ్ చేసి 12 గంటలు కావస్తుంది రిపోర్ట్ ఇవ్వడంలో ఆలస్యంపై యాజమాన్యాన్ని సంప్రదించగా పొంతన లేని సమాధానాలు తెలిపారు సకాలంలో స్కానింగ్ రిపోర్టులు ఇవ్వకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న క్లారిటీ స్కానింగ్

ఎస్సై లోకేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సెంటర్ యాజమాన్యంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని రోగుల ప్రాణాల పట్ల క్లారిటీ స్కానింగ్ సెంటర్ యాజమాన్య నిర్లక్ష్యంపై పోలీస్ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో పీలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి మాటలను ఖండించడం జనసేన నాయకులు

పీలేరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద మాజీ మంత్రి రోజా మాటలను ఖండిస్తూ బుధవారం జనసేన నాయకులు పత్రికా సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు రోజా మొన్నటి రోజున సీఎం చంద్రబాబు గురించి డిప్యూటీ సీఎం వన్ కళ్యాణ్ గురించి మాట్లాడిన తీరును ఖండిస్తున్నాం రోజా నువ్వు ఏమైనా మాట్లాడాలంటే ఏబీఎన్ రాధాకృష్ణ ని డైరెక్టుగా మాట్లాడవచ్చు మీకు అభ్యర్థన ఉంటే అతనిపైన చర్య తీసుకోమని చట్టానికి తెలియజేయవచ్చు అంతేకానీ నీ నోటికి వచ్చినట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు వాళ్ళ భార్యలను గురించి మాట్లాడితే సహించేది లేదు జనసేన పార్టీ నాయకులు ఎవరు సహించరు ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే నీ పైన చట్ట పరంగా చర్యలు తీసుకుంటూ నువ్వు ఇలాంటి నీతిమాలిన మాటలు ఇంకొకసారి మాట్లాడితే బాగుండదని జనసేన పార్టీ నాయకులు హెచ్చరించడం జరుగుతుంది. ఒక వ్యక్తి మాట్లాడితే నువ్వు పార్టీకి ఆస్పాదించడం ఎంతవరకు సమంజసం నీకు తెలివి బుద్ధి ఉంటే రాధాకృష్ణ ని తప్పుగా ఉంటే అతని మాట్లాడాలి తప్ప,

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

నువ్వు మాట్లాడడం ఎంతవరకు కరెక్టో ఒక్కసారి ఆలోచించు ఇలాంటి మాటలు మరొక్కసారి పురాతమైతే నిన్ను రోడ్లు పైన కూడా తిరగనివ్వ ం అని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉప అధ్యక్షుడు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి ధన శేఖర్ ,కార్యదర్శి రాజేష్ గాలి మహేష్ బాల శంకర్ గురుతేజ జగన్మోహన్, సుబ్బయ్య ,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చౌడేపల్లిలో మిన్నంటిన నడివీధి గంగమ్మ జాతర
దీపారాధనలో మహిళలు

పూజలందుకొంటున్న నడివీధి గంగమ్మ, గెరిగలతో కథం తొక్కుతున్న మహిళా భక్తులు

చౌడేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త

రంగుల రాట్నమాడుతున్న చిన్నారులు...సామాజిక కార్యక్రమాలో్ల యువకులు...చుట్టాలు..ఆత్మీయులతో పెద్దలు...ఈ విధంగా పట్టణ ప్రజలు తీరికలేకుండా కనిపించారు. గంగజాతర సందర్భంగా పట్టణంలోని వీధులు, రోడ్లు కిక్కిరిసిపోయాయి. బస్టాండు నుంచి అన్ని వీధులను విద్యుత్ దీపాలతో నింపేశారు. అక్కడక్కడ గంగమ్మ కటౌట్లు వెలిశాయి. చౌడేపల్లి గంగజాతరకు రాష్ట్రంలోనే ఓ వైవిధ్యమైన చరిత్ర వుంది. సాధారణంగా గంగమ్మను ఓ చోటవుంచి పూజలు చేస్తారు. అయితే ఇక్కడ గంగమ్మకు పుట్టినిళ్ళు, మెట్టినిళ్ళు రెండూవున్నాయి. ప్రత్యేకించి అమ్మవారికి కళ్యాణోత్సవం జరుగుతుంది. మ ంగళవారం రాత్రి కుమ్మరివీధిలో వెంకట్రమణ(కుమ్మరి) పెద్దగంగమ్మను పెళ్ళికుమార్తెగా తీర్చిదిద్దారు. కళ్యాణ గంగమ్మ ఆలయం ముందు గ్రామ పెద్దలు, నిర్వాహకుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఇక్కడి నుంచి ఆసాదివాని తిట్లు, మేళతాళాలు, బాణా సంచాలతో అమ్మవారిని చాకలి వీధికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అంతకు ముందే ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్థలంలో పట్టణంలోని ప్రజల సమక్ష్యంలో మడవలి రాజు గంగమ్మను పెళ్ళాడాడు. సాధారణంగా ఈ తంతు ఏ గంగజాతరలోను ఉండదు. వివాహమయిన తర్వాత పెద్దగంగమ్మను నడివీధిలోకి తెచ్చి భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామున బెస్తవారి ఇంటి నుంచి ఘట్టమకుండ అమ్మవారికి చెలించిన తర్వాత గంగమ్మను భక్తుల సందర్శనార్థం ఉంచారు. గ్రామదేవతకు పట్టణ మహిళలచే నిర్వహించబడిన పిండితో దీపారాధన జాతరలో హైలెట్‌గా నిలచింది. రాత్రంతా జాగరణవుండి దీపాలు తయారు చేసుకొని మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నాలుగు దిక్కుల్లోని మారెమ్మ, నల్లగుంటి గంగమ్మ, బోయకొండ గంగమ్మ, సంతగేటు గంగమ్మలు, గ్రామదేవత చౌడేశ్వరీ అమ్మవార్లను ఆరాధించారు. అర్ధరా త్రి నుంచి మహిళలు దీపారధనకు తరలివస్తుండటంతో వీధులన్నీ దీపాలతో కాంతివంతంగా కనిపించాయి. పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి, జనసేన నాయకుడు కోలా సోమశేఖర్, పుంగనూరు సింగిల్‌విండో అధ్యక్షుడు పగడాల రమణ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు తదితరులు అమ్మవారిని దర్శించుకొన్నారు. పుంగనూరు రూరల్ సిఐ సాయిప్రసాద్, ఎస్ఐ చిన్నరెడ్డెప్పలు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు, కమిటీ సభ్యులు మౌళిక వసతులు సమకూర్చారు.

గాలివీడు పంచాయతీకి రూ.42.81 లక్షల ఆదాయం

గాలివీడు: ఏప్రిల్ 8. ప్రభాతవార్త:

మండల కేంద్రం గాలివీడులో నిర్వహించిన వారాంతపు సంతల వేలంపాట గ్రామ పంచాయతీకి భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. 202627 ఆర్థిక సంవత్సరానికి గాను బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన వేలంపాటలో మొత్తం రూ.42.81 లక్షల ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంతను కె. గంగాధర్ నాయుడు రూ.23.87 లక్షలకు దక్కించుకోగా, కూరగాయల సంతను కూడా ఆయనే రూ.13.07 లక్షలకు సొంతం చేసుకున్నారు. అలాగే బస్టాండ్ గేటు వసూళ్ల హక్కులను కె. బాలప్ప నాయుడు రూ.5.87 లక్షలకు దక్కించుకున్నారు. ఈ ఆదాయంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని,విద్యుత్ టవర్ను ఢీకొన్న కారు
వ్యక్తికి తీవ్రగాయాలు

చిన్నమండెం ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం రాయచోటి బెంగళూరు జాతీయ రహదారిలో పెట్రోల్ బంక్ వద్ద బుధవారం కె ఏ 53 యం యం 2089 గల కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది అనంతరం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ టవర్ ను ఢీ కొంది. ఈ సంఘటనలో ద్యిచక్ర వాహన దారుడు కలిబండకు చెందిన నాగేశ్వర్ రావు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు బెంగళూరు నుంచి ప్రొద్దుటూరు కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారులో డ్రైవర్ ఒక్కరే ఉన్నారు. కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. మరింత సమాచారం అందవలసి ఉంది.

వివాదాన్ని సృష్టించి రాద్ధాంతం చేస్తున్న వైసిపి
మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు

రాయచోటి ఏప్రిల్ 8. ప్రభాతవార్త:

లేని వివాదాన్ని సృష్టించి వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు ఎం.భానుగోపాల్ రాజు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మండల మాజీ అధ్యక్షులు వై రెడ్డప్ప రెడ్డి, సీనియర్ నాయకులు నాగసుబ్బయ్య నాయుడు ,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కె.రామ్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఒక్క వైసీపీ మినహా మనదేశంలోని అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో ఆమోదించి తీర్మానించగా, రాష్ట్రపతి గారు గెజిట్ విడుదల చేసి రాజముద్ర వేశారన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అభివృద్ధి కావడం ఇష్టం లేని వైసీపీ నేతలు తప్పుదోవ పట్టిస్తూ గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే వైసీపీ పార్టీ అధినేత మావిగన్ అని చెప్పడం, వెను వెంటనే సోషల్ మీడియా వేదికగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వెల్లు ఎత్తడం తో అనవసర రాద్ధాంతం చేస్తూ ఒక మీడియా సంస్థపై దాడి చేయడంతో పాటు వైసీపీ నేతలు దూషణలు చేస్తూ బూతులే వారి ప్రపంచంగా మహిళలను కించపరుస్తూ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా మారారని ఆరోపించారు. వైసీపీ పార్టీ వ్యవహార శైలితో రాష్ట్రంలో రాజకీయ విలువలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నేతల తీరు మారకపోతే రాబోవు ఎన్నికల్లో తిరిగి 2024 ఫలితాలు కూడా దక్కవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసు దేవరాజు, విజయ భాస్కర్, నాగప్ప నాయుడు, రమణ నాయుడు, వెంకటరమణ నాయుడు, మహేంద్ర రాజు, రాజా రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకలాపాలు సక్రమంగా నమోదు కావాలని పిలుపు
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ఏప్రిల్ 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ముఖ్యమైన విషయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఒక సందేశాన్ని విడుదల చేశారు . మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం చేసే ప్రతి పార్టీ కార్యకలాపాలు సక్రమంగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త కృషి పార్టీకి తెలిసి, గుర్తింపు పొందే లక్ష్యంతోనే మైటీడీపి యాప్ రూపొందించబడింది.,మన పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమం, గ్రామ స్థాయి సమావేశాలు,డోర్ టు డోర్ ప్రచారం, పార్టీయాక్టివిటీస్, చంద్రబాబునాయుడు మరియు లోకేష్ షెడ్యూల్ మరియు పర్యటనలు,ఈ అన్ని విషయాలను మీరు సులభంగా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు, మరియు నమోదు చేయవచ్చు అన్నారు. ప్రత్యేకంగా, ఈ యాప్ ద్వారా మీరు మీ అభిప్రాయాలను, సూచనలను నేరుగా పార్టీ నాయకత్వానికి చేరవేయవచ్చు. ఇది కార్యకర్త మరియు నాయకత్వం మధ్య దూరాన్ని తగ్గించే ఒక వంతెనలా పనిచేస్తుంది. మన కార్యకర్తలను పార్టీకి ఇంకా దగ్గర చేయడం, వారి కృషిని గౌరవించడం,ఈ యాప్ ప్రధాన లక్ష్యం అన్నారు.ప్రతి ఒక్కరి సేవను నమోదు చేసి గుర్తింపు ఇస్తుందని తెలిపారు. పార్టీతో మీ అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది.మీ కుటుంబ సభ్యులు, నాయకులు, స్నేహితులు, పరిచయాల్లో ఉన్న ప్రతి పార్టీ అభిమానికి ఈ యాప్ ను పరిచయం చేయండి.ఇప్పుడే డౌన్లోడ్ చేసుకోండి, ప్రతి అప్డేట్లు వెంటనే తెలుసుకోండి,ప్రతి కార్యకర్త ఈ యాప్ను తప్పనిసరిగా ఉపయోగించాలని మంత్రి పిలుపునిచ్చారు

నిమ్మనపల్లి లో వేరుశనగ పంటను పరిశీలించిన అధికారులు

నిమ్మనపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త

కృషి విజ్ఞాన కేంద్రం, సీనియర్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ కె మంజుల, శాస్త్రవేత్తలు నిమ్మనపల్లి మండలంలోని పదమటివారిపల్లె గ్రామంలో వేరుశనగలో రైజ్డ్ బెడ్ విత్తన గొర్రు క్షేత్ర పరిశీలన, టమోటా మరియు కొబ్బరి పంటలను సందర్శించి ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వేరుశనగలో రైజ్డ్ బెడ్ విత్తన గొర్రు క్షేత్ర పరిశీలన లో భాగంగా వేరుశెనగ విశిష్ట మరియు కె6 రకాలలో చదరపు మీటరుకు సగటు మొక్కల సంఖ్య 27 – 29, పప్పు నిండిన కాయల సంఖ్య/మొక్కకు 4050, మొక్క ఎత్తు 42 48 సెం.మీగా, కొమ్మల సంఖ్య 89 నమోదు అయింది. ఈ సాంకేతికత వల్ల పంట పెరుగుదల మరియు దిగుబడి మెరుగ్గా ఉన్నట్లు గమనించబడింది. ఈ యంత్ర వినియోగంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే , కొబ్బరి తోటను పరిశీలించి కొబ్బరిలో మైట్స్, రుగోస్ స్పైరలింగ్ వైట్ ఫ్లై మరియు రైనోసిరస్ బీటిల్ వల్ల కలిగిన నష్టాన్ని గుర్తించారు. ఈ కీటకాల నివారణకు తగిన నియంత్రణ చర్యలను డా. కె. మంజుల గారు (సీనియర్ సైంటిస్ట్ హెడ్) రైతులకు సూచించారు. రైతులతో పరస్పర చర్చలు జరిపి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు యాంత్రికీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రైతులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం చేరవేసి, దిగుబడి పెంపు మరియు ఖర్చు తగ్గింపుకు దోహదం అవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. నత్తలు, కోతులు, కుందేళ్ళు, కొబ్బరి పంటలో వివిధ చీడలకు సంబంధించి రైతుల పొలాల్లో ప్రయోగాలు కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి తరపున చేస్తామని తెలియచేశారు.

ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు ఆశాజ్యోతి

తంబళ్లపల్లె ఏప్రిల్ 8 ప్రభాతవార్త ః

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడం నిరుపేదల పాలిట ఆశాజ్యోతి గా నిలిచిందని టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, రాజంపేట రైతు సంఘం నాయకుడు వెంకటరెడ్డిలు కొనియాడారు. బుదవారం మండలంలోని బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని పలువురికి వారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆర్థిక స్తోమత లేక చికిత్సలు పొంది ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడంతో ఉపశమనం పొందామని జీవితాంతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని భావోద్వేగంతో చెప్పారు. వారి వెంట టిడిపి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కన్నె మడుగు గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేంద్ర, ఎర్రసానిపల్లి సుధాకర్, నరేంద్ర నాయుడు, సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.

ఫేక్ రికార్డులతో భూమి కబ్జాకు యత్నం
బాధితుల ఆరోపణలు

మదనపల్లెక్రైమ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

తప్పుడు పత్రాలను సృష్టించి తమ భూమిని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మదనపల్లె ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితురాలు మోపురి పద్మ మాట్లాడుతూ మదనపల్లె మండలంలోని దిగువపల్లి పంచాయతీ, బోయకొండ గంగాపురం ప్రాంతం లో తమకు మూడు సెంట్ల భూమి ఉందన్నారు. అయితే, ఈ భూమిపై వేణు, పుష్పలత, హేమ సుందరం అనే వ్యక్తులు ఫేక్ రికార్డులు సృష్టించి, ఆ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. భూమిపై ప్రస్తుతం కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ అమలులో ఉందని, అయినప్పటికీ నిందితులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారని బాధితులు తెలిపారు. భూమిని ఆక్రమించడమే కాకుండా, అడ్డుకోబోయిన తమపై నిందితులు దాడులకు తెగబడుతున్నారని పద్మ ఆరోపించారు. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని, తప్పుడు పత్రాలతో భూకబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూమిని తమకు దక్కేలా చూడాలన్నారు.

రైతులతో సమావేశమైన ఎన్‌హెచ్ అధికారులు

వీరపునాయుని పల్లి ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మండలంలోని విఆర్ఎస్ డిగ్రీ కళాశాల నందు బుధవారం ఎన్ హెచ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి ఎన్ హెచ్ 440 లో భాగంగా రెండో విడత భూములు కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రకటించిన అవార్డు మేరకే ఇప్పుడు కూడా నష్టపరిహారం ఇస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశానికి హాజరైన రైతులు కొంతమంది ల్యాండ్ ఆక్విజేషన్ చేసేటప్పుడు తమ పొలాలలోని బోర్లు అధికారులు మాట్లాడుతూ అభ్యంతరాలు ఉంటే అవార్డు పాసైన మూడు సంవత్సరాల లోపు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తమ రైతులు తమ అభ్యంతరాలను తెలుపవచ్చునని తెలిపారు.

పంచాయతీ సిబ్బందికే గేటు ఫీజు చెల్లించాలి

ముద్దనూరు, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీలో బస్టాండు,జంతు వధశాల గేటు ఫీజులను పంచాయతీ సిబ్బందికే చెల్లించి వారి వద్ద నుంచి రసీదు పొందాలని బుధవారం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు పేర్కొన్నారు. బయటి వ్యక్తులు ఎవరైనా అక్రమంగా వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. బస్టాండు జంతువదశాల గేటు వసులు వేలంపాట నిర్వహణ గత నెల మార్చి 31 వ తారీకే గడువు పూర్తి అవ్వడంతో పంచాయతీ సిబ్బంది మళ్లీ వేలంపాట నిర్వహించేంతవరకు పంచాయతీ సిబ్బందికె చెల్లించాలన్నారు. మార్చి నెలకే వేలంపాట గడువు పూర్తయిన గ్రామ పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపంతో బయటి వ్యక్తులు గేటు ఫీజు రాబడుతున్న అధికారులు స్పందించకపోవడంతో గ్రామపంచాయతీ నిధులకు గండి పడుతుందని ప్రజలలో చర్చ నడుస్తూ ఉండేది. అధికారులు స్పందించి సిబ్బందే గేటు వసూలు చేయడం శుభ పరిణామం అన్నారు.త్వరలోనే ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు జంతువధ శాల, బస్టాండ్, సులబ్ కంప్లెక్స్ మొదలగు వాటికీ వేలంపాట నిర్వహించబడుతుందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

మైదుకూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

పంచాయితి నుండి మున్సిపాలిటీగా చేసి 14సంవత్సరాలు అవుతున్న ప్రధాన రోడ్లు, నాలుగు రోడ్ల యందు పంట కాలువలు, కాలువల బ్రిడ్జిలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, డ్రైనేజీకాల్వల ఆక్రమణలపై చర్యలు చేపట్టరా అని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. ఈ నెల12వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్ నందు రైతు సేవాసమితి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధిపై జరిగే చర్చా వేదిక లో పట్టణ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేసి ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, నరసింహులు, నాగిరెడ్డి, సుబ్బరాయుడు, ఓబులేసు,శంకరయ్య, పుష్పరాజ్, రామన్న, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ దృష్టికి చెన్నంపల్లి పాఠశాల సమస్య

బద్వేల్ అర్బన్ ,ఏప్రిల్ 8, ప్రభాతవార్త

టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా పాఠశాల భవనం తొలగించబడిందని, దానికి పరిహారంగా సుమారు రూ.24 లక్షలు మంజూరు అయినప్పటికీ, కొత్త పాఠశాల నిర్మాణం మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ నిర్మాణం కోసం సుమారు 50 సెంట్ల స్థలం సేకరించబడినప్పటికీ, అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయన్నారు. కొత్త పాఠశాల నిర్మాణానికి సుమారు రూ.1 కోటి నిధులు అవసరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేష్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కూడా కొత్త పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మహిళా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు తగిన రక్షణ కల్పించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డీఈఓ షేక్ శంషుద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. కడప మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, అనేక చోట్ల కనీస సౌకర్యాలు లేకపోవడం, భద్రతా సమస్యలు, లైంగిక వేధింపులు ఎదురవుతున్నాయని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక స్టాఫ్ రూమ్‌లు, టాయిలెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు భద్రత కోసం ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. అదనంగా, చైల్డ్ కేర్ లీవ్‌లో మార్పులు చేసి కుటుంబ అవసరాలకు అనుకూలంగా చేయాలని, పేరెంట్ కేర్ లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించిన డీఈఓ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట

నందలూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

మండలంలోని పాటూరు గ్రామపంచాయతీ నారాయణరాజు పేట హరిజనవాడలో బుధవారం సీతా రామ లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, హస్తవరం సుబ్బరామిరెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ, కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు

బద్వేల్ ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోయలవారి పల్లె లో వడదెబ్బ మరియు కీటక జనని వ్యాధుల పైన డాక్టర్ వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరము మరియు అవగాహన సదస్సులు మరియు లార్వా సర్వే ఫీవర్ సర్వే చేపట్టడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీనివాసలు మాట్లాడుతూ వేసవి కాలము తీవ్రంగా ఎండ ఉండటం వలన ఉదయమునే బయట పనులన్నీ ముగించుకొని ఇంటికి చేరవాలని అదేవిధంగా వడదెబ్బకు గురి అయినటువంటి వారు వెంటనే వైద్య చికిత్సలు చేపించుకోవాలని మీకు అందుబాటులో ఉన్నటువంటి ఓఆర్ఎస్ పెకెట్స్ మరియు మంచిగా చల్లని పానీయములు తీసుకొని సురక్షితంగా ఉండని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని వేడి ఆహారము మరియు సురక్షితమైన నీటిని త్రాగి వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రజలకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 75 మందికి చిన్న వ్యాధుల చికిత్సలు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ 25 మందికి వివిధ రక్త పరీక్షలు చేయడమైనది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసురు బి.వెంగ య్య వి.జనార్దన్ రావు హెల్త్ అసిస్టెంట్ వడదెబ్బ పైన సీజనల్ వ్యాధులైన టువంటి డెంగు మలేరియా చికెన్ గున్యా డయోరియా, పైన ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది. అనంతరము ప్రతి గృహమును దర్శించి లార్వా మరియు ఫీవర్ సర్వే పరిశీలించడమైనది ఈ కార్యక్రమం నందు ఏ. ఎన్. యం ఈశ్వరమ్మ ఆశా కార్యకర్తలు సుజాత గోపాలమ్మ పాల్గొనడం అయినది.

పిఈటి అధ్యాపకులు బహుశాస్త్ర కోవిదులు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

పిఈటి అధ్యాపకులు బహుశాస్త్ర కోవిదులని ఉన్నత విద్య కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు బుధవారం స్థానిక రాయలసీమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరం ప్రాజెక్ట్ స్పోర్ట్స్ మీట్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ శిక్షణ పొందుతున్న విద్యార్థులు అన్ని రకాలుగా శిక్షణ పొందుతారన్నారు. వ్యాయామ శిక్షణ పొందిన పిఈటి ఉపాధ్యాయులు పాఠశాలల్లో కేవలం క్రీడలే కాకుండా వారు ఆరోగ్య విద్యా యోగ నృత్యం క్రమశిక్షణ కవాతు లాంటి అన్ని రకాలు తెలిసిన బహుశాస్త్ర కోవిదులని ఆయన కొనియాడారు. అనంతరం క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు వ్యాయామ విద్యార్థులు ట్రాక్ మరియు ఫీల్డ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రవిశంకర్ ప్రాజెక్టు స్పోర్ట్స్ డైరెక్టర్ నరసింహరెడ్డి స్పోర్ట్స్ సెక్రటరీ వినోద్‌కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఆటో స్వాధీనం

సిద్ధవటం, ఏప్రిల్, 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఆకులవీధి గ్రామ సమీపంలో ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను బుధవారం స్వాధీనం చేస్తున్నామని ఎస్సై హారిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని రేషన్ బియ్యాన్ని సేకరించి ఆటోలో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది వెళ్లి దాడులు నిర్వహించి ఆటో స్వాధీనం చేసుకున్నామన్నారు వారిని విచారించగా కడప సమీపంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన అని చెప్పారని 6 బస్తాలు బియ్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నామని మండల ఎస్సై హారిక తెలిపారు.

10లోగా ధరఖాస్తు చేసుకోండి

దువ్వూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పుల్లారెడ్డి పేటలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాల యందు 6వ తరగతి, ఇంటర్మీడియట్ లో చేరేందుకు ఈనెల 10వ తేదీలోగా బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మల్లీశ్వరి తెలిపారు. 2026, 27వ సంవత్సరానికి గాను 6వ తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో ఖాళీలు ఉన్నాయని వీటిని 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే 7,8,9,10వ తరగతులలో కూడా కొద్ది సీట్లు ఉన్నాయని వాటికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

బీహార్ వాసి అనుమానాస్పద మృతి

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

స్థానిక రాజీవ్ ఎపార్కు వెనక ఉన్న డెయిరీ ఫాంలో బీహార్ వాసి మున్నాకుమార్(33) అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందాడు. మృతుడి గొంతు కింద నల్లటి చారలు ఉన్నాయి. ఈ ఘటన జరిగిన తరువాత అక్కడే పనిచేస్తున్న దీపు అనే వ్యక్తి కనిపించడం లేదు. అలాగే అతని ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానాలు బలపడ్డాయని పోలీసులు భావిస్తున్నారు. డెయిరీ ఫాం యజమాని సమాచారం మేరకు ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్

నియమాలపై విస్తృత అవగాహన

పట్టణ అర్బన్ సిఐ కె.రమణారెడ్డి,

మైదుకూరు ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణ వనిపెంట, పోరుమామిళ్ల రోడ్డులో భూమాయపల్లి గ్రామం వద్ద వాహనదారులను నిలిపి డ్రైవర్లు, రైతులు, యువతకు ట్రాఫిక్ నియమాలు మరియు హెల్మెట్ ప్రాధాన్యత గురించి అర్బన్ సిఐ కె.రమణారెడ్డి అవగాహన కల్పించడంతోపాటు గ్రామాల నుంచి పట్టణానికి వస్తున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ రూల్స్ పాటిస్తూ చిన్న పిల్లలకు బైకులు ఇవ్వకూడదని సాయత్రం ఇంటికి వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

దొంగతనాలపై సమాచారం తెలపండి

మైదుకూరు ఏప్రిల్ 08, ప్రభాతవార్త:

మైదుకూరు మండలం లోని వనిపెంట గ్రామ పట్టణంలో అర్బన్ సిఐ కె.రమణారెడ్డి పట్టణ గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించి సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని లేనిపక్షంలో పోలీసులకు తెలపాలని కోరారు. దొంగతనాలపై అవగాహన కల్పించి, సీసీ కెమెరాల ప్రాధాన్యత తెలియజేసి వనిపెంట పట్టణ వ్యాపారస్తులు తప్పకుండా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు చలివేంద్రం ఏర్పాటు

సుండుపల్లె, ఏప్రిల్ 08,ప్రభాతవార్త :

సుండుపల్లె టౌన్ శారదా స్కూల్ రోడ్డు నందు "ఐ జైన్ మొబైల్స్ " అధినేత షేక్ ఇబ్రహీం ఖలీల్ మరియు "టీం రెహమాన్ ఖాన్" ఆధ్వర్యంలో సంయుక్తంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడం పుణ్యకార్యమని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా ఖాన్, పిట్టు, నాగిరెడ్డి, మాయ మామ, ఇమ్రాన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జీ సయ్యద్ మునీరాకు సన్మానం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త

జూనియర్ సివిల్ జడ్జీగా ఎంపికైన సయ్యద్ మునీరాను ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి మారుతిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి సెకండ్ డిస్ట్రిక్ట్ జడ్జి కె సత్యకుమారి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఫైజున్నీసా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ ప్రతిభ, ఫస్ట్ డీజే సురేంద్ర నాథ్ రెడ్డి లు హాజరై. జూనియర్ సివిల్ జడ్జీగా ఎంపికైన సయ్యద్ మునీరాను అభినందించారు. ఇప్పటికే మహిళా న్యాయవాదులు, న్యాయమూర్తులు ఎక్కువ ఉండటం సంతోషించదగ్గ విషయమని సెకండ్ ఏడీజే సత్యకుమారి తెలిపారు. న్యాయశాఖలో మహిళల ప్రాతినిధ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. చిత్తశుద్ధి, సమయపాలన, రెగ్యులారిటీ.. ఈ మూడు ఉంటే న్యాయమూర్తులు ఎక్కడైనా రాణిస్తారని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జీగా ఎంపికైన సయ్యద్ మునీరాను సన్మానించారు. ప్రొద్దుటూరు బార్ అసోయేషన్ నుంచి ఇప్పటి వరకు ముగ్గురు మహిళా న్యాయవాదులు జడ్జీలయ్యారని న్యాయవాది లక్ష్మీప్రసన్న తెలిపారు. సయ్యద్ మునీరా న్యాయమూర్తి కావడడంలో కుటుంబ సభ్యుల సహకారం, ప్రోత్సాహం ఎక్కువగా ఉందని చెప్పారు. ముస్లిం కుటుంబాల్లో మగపిల్లల కంటే బాలికలే ఇటీవల చక్కగా చదువుకుంటున్నారని, ఉన్నత ఉద్యోగాలు కూడా పొందుతున్నారని న్యాయవాది నిర్మలాదేవి తెలిపారు. తనకు భర్త. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండటంతో జూనియర్ సివిల్ జడ్జి అయ్యానని సయ్యద్ మునీరా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి ఇస్మాయిల్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి మారుతిప్రసాద్, కార్యదర్శి సురేంద్రనారెడ్డి, ఉపాధ్యక్షుడు చౌడురెడ్డి, సభ్యులు చాంద్ కుతుబుద్దీన్, కోశాధికారి సుదర్శన్, సీనియర్ న్యాయవాదులు జిలాని భాషా, ముడిమేల కొండారెడ్డి, దాదాపీర్, రహంతుల్లా, మెట్టుపల్లె సుధాకర్ రెడ్డి, లక్ష్మీప్రసన్న లాలూసాహెబ్, దాదాహయత్, రియాజ్, నిర్మలాదేవి, జింకవిజయలక్ష్మి, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ

అవగాహన పెంపొందించుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తతో అవగాహన పెంపొందించుకోవాలని కోఆర్డినేటర్ కె.ఉదయకుమార్ పిలుపునిచ్చారు. భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై పొదుపు సంఘాల మహిళలు, ప్రజలకు అవగాహన కల్పించి ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకొని అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 టోల్‌ఫ్రీకి తెలపాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అడిగే ఓటీపీలకు సమాధానం ఇవ్వరాదని అనవసరమైన లింకుల మీద క్లిక్ చేయరాదని ఆమె హెచ్చరించారు. స్థానిక సచివాలయ అధికారిని లీలావతి మాట్లాడుతూ ఆన్‌లైన్ షాపింగ్ పేరిట వచ్చే ఓటీపీలకు ఉపాధి అవకాశాలను ఆశగా చూపించే మోసపూరిత సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెడ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల తమతో పాటు తమ చుట్టుపక్కల వారికి చైతన్యం కల్పించాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహనకు సంబంధించిన బ్రోచర్లు, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాటా కళాబృందం సైబర్ నేరాలపై రూపొందించిన పాటలు సభను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహ నిర్మూలనకు కృషి చేద్దాం

ముద్దనూరు,ఏప్రిల్,08 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బాల్యవివాహాలపై వైద్యాధికారుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ కరిష్మా,సిఐ నగేష్ బాబు తెలిపారు. సిఐ మాట్లాడుతూ బాల్య వివాహము అనగా 18 సం.అమ్మాయికి, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాత వివాహాలు చేయాలని అలా లేకుండా బాల్యవివాహాలకు పాల్పడితే అటువంటి వారిపై కేసుల నమోదు చేస్తామన్నారు. బాల్య వివాహాల వలన బాలికలకు కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో నిర్మూలన ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలన్నారు. ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడుతుంటే అటువంటి వారిపై స్థానిక పోలీసులకు గాని ఐసిడిఎస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీకాంత్, కరిష్మా, సిహెచ్ఓ ప్రసాద్ యాదవ్, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా కోదండ రామాలయంలో విశేష పూజలు

బద్వేలు అర్బన్ ఏప్రిల్ 08 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలిసిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో చైత్రమాసం పురస్కరించుకొని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు,సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ వల్లంకొండు సత్యనారాయణ మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు, అలాగే చైత్రమాసం పురస్కరించుకొని గత నెల 28వ తారీకు నుంచి ఏప్రిల్ 28వ తారీకు వరకు హైదరాబాదుకు చెందిన మెంటా తిరుపాలయ్య సతీమణి గీతారాణి కుమారుడు కారుణ్య సాయి కుటుంబ సభ్యుల సహకారంతో ఒడి బియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వల్లంకొండు శారద,బండారు సుబ్బరత్నమ్మ, బచ్చు నాగలక్ష్మి,గుబ్బ కళావతి, యాదాళ్ల విజయనిర్మల, తులసి ధనలక్ష్మి లు మాట్లాడుతూ కోదండ రామాలయంలో స్వామి వారి సన్నిధిలో ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో స్వామివారికి విశేష పూజలు నిర్వహించడమే కాకుండా సీతమ్మ తల్లి సన్నిధిలో వడిబియ్యం వలింపు కార్యక్రమాన్ని లక్కీ డ్రిప్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు, అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు,అలాగే చైత్రమాసం పురస్కరించుకొని 30 రోజులపాటు అమ్మవారి ఒడి బియ్యం వల్లింపు కార్యక్రమానికి జూటూరు నాగరాజా రావు సతీమణి శైలజారాణి కుటుంబ సభ్యుల సహకారంతో ఒడి బియ్యం కు అవసరమైన సామాగ్రిని వారు వంతుగా సహకరించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆవోప సెక్రటరీ సివి నాగేశ్వరరావు మరియు పలువురు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన కార్యక్రమం

పెండ్లిమర్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

ఏపీ ప్రభుత్వ మరియు ఏపీ పశుగణాభివృద్ధి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ గర్భధారణ కార్యక్రమం (నేషనల్ ఆర్టిఫిసియల్ ఇన్‌సెమినేషన్ ప్రోగ్రాం) కింద మండలంలోని కొండూరు వనాలు గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిజ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా సంయుక్త సంచాలకులు మరియు ఉప సంచాలకులు జి.శ్రీనివాసులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వవారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకరంగ అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక దిగుబడి కలిగిన జాతుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా పాలు, మాంస ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవచ్చని సూచించారు. లేగదూడల సంరక్షణలో మొదటి 3నెలలు అత్యంత కీలకమని తెలిపారు. పుట్టిన వెంటనే దూడకు మొదటి పాలు ఇవ్వడం, పరిశుభ్రమైన వాతావరణ కల్పించడం, సమతుల్య ఆహారం అందించడం, క్రమబద్ధమైన టీకాలు, డీవార్మింగ్ చర్యలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పశుగణాభివృద్ధి సంఘంపశువైద్యాధికారి డా.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా మంచి జాతి లక్షణాలు కలిగిన దూడలు పొందవచ్చని దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక లాభాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పెండ్లిమర్రి మండల పశువైద్యాధికారి డా.సురేష్, నందిమండలం పశువైద్యాదికారి డా.జి.రాంబాబులు మాట్లాడుతూ పశువుల నిర్వహణలో పరిశుభ్రత, నివాస స్థలాల నిర్వహణ, తగినంత తాగునీరు,పచ్చిమేత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. రైతులకు అవగాహన పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.